వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 23 ఆగష్టు 2023




## అంతరిక్ష కేంద్రంపై అవగాహన ఉండాలి: ప్రిన్సిపాల్

హైదరాబాద్ / మాదాపూర్ ఆగష్టు 23 (వాయిస్ టుడే): విద్యార్థులు అంతరిక్ష కేంద్రం పట్ల అవగాహన ఉండాలని అంతరిక్షంలో చోటు చేసుకొనే పరిణామాలను తెలియజేయడం ద్వారా విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందని అధ్యాపకులు అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చుని శ్రీ చైతన్య కో ఐపీఎల్ మాదాపూర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ , డీన్ లు తెలిపారు. స్థానిక మాదాపూర్ వశిష్ట లో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలను నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇస్రో వారు సాధించిన విజయం చరిత్ర పుటలో నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం పట్ల భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని, భారతదేశం ఇతర దేశాలకంటే సైన్స్, టెక్నాలజీలో అగ్రగామిగా మారిందని చెప్పారు. భవిష్యత్తులో చేపట్టబోయే మరిన్ని సంచలనాత్మక కార్యక్రమాలను విజయపదాన పయనించేటట్లు ముందుకు సాగాలని చెప్పారు. విద్యార్థులందరు జయహో భారత్.. జయహో చంద్రయాన్-3.. జయహో ఇస్రో అని నినాదాలు చేసి సంతోషాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ విద్యార్థులు, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాణసంచాలు కాల్చి సంబరాలు

గంభీరావుపేట ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద బాణాసంచాలు కాల్చి సంబరాలు జరిపారు. ఈ ప్రయోగం విజయవంతం కావడం సంతోషకరమైనదని, నరేంద్ర మోడీ పాలనలో ఎన్నో అద్భుతాలు జరుగుతున్నాయని, ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని, దీనితో భారత్ సత్తా ఏమిటో ప్రపంచ దేశాలన్నిటికీ తెలిసిపోయిందన్నారు. ఈ సందర్భంగా ఈ ఘనత సాధించడానికి కృషిచేసిన ప్రతి ఒక్క శాస్త్రవేత్తకు శాస్త్రవేత్తలను ప్రోత్సహించి త్రివర్ణ పతాకం రెపరెపలాడించడానికి కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోడీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్. మాజీ సెస్ డైరెక్టర్ కోక్కు దేవేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, సీనియర్ నాయకుడు పత్తి స్వామి, వార్డు సభ్యుడు రాజిరెడ్డి, ఖుషి గుంపుల రవిగౌడ్ , విగ్నేష్ గౌడ్ , కోడె రమేష్, లక్ష్మీపురం రాజు, సర్వోత్తమ్, గుర్రం నాగరాజ్, బోయన్నగారి శ్రీనివాస్, నాయకపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

### అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 23(వాయిస్ టుడే) దివ్యాంగుల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక ఆర్.ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు అదనంగా పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాల రూపంలో అన్ని వర్గాలకు ఆర్థిక లబ్ధిని అందజేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. పెరిగిన పెన్షన్ తో దివ్యాంగుల కుటుంబాల్లో నూతన వెలుగు వచ్చిందని, దేశంలో ఎక్కడలేని విధంగా దివ్యాంగులకు సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు.

4016 పెన్షన్ తో నియోజకవర్గంలో దాదాపు 6080 మంది దివ్యాంగులకు ప్రతి నెల 2 కోట్ల 44 లక్షల 17వేల 280 రూపాయలు అందిస్తుందని, ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ప్రత్యేక రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మానవీయకోణంతో సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని, ఎవరు అడగకపోయి నప్పటికీ దివ్యాంగుల పెన్షన్ వేయి రూపాయలు పెంచారని, దేశంలోని మరే రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పెన్షన్, సంక్షేమ పథకాలు అమలు లేవని ఎమ్మెల్యే అన్నారు. ఆడపిల్లలకు మేనమామై కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలతో ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారని, గర్భిణీ స్త్రీల కోసం కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ పథకాలను అమలు చేస్తున్నారని , విద్యార్థులకు రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని , రైతు సంక్షేమం దిశగా రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ, 24 గంటలు విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, ఒకవైపు జీవనోపాధికి భరోసా కల్పిస్తూ మరోక వైపు ఆసరా పెన్షన్ రూపంలో వారి జీవితానికి ఆర్థిక భరోసా అందిస్తున్న సీఎం కేసీఆర్ కు రాష్ట్ర దివ్యాంగుల సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.

గృహలక్ష్మి పథకం కింద ప్రతి గ్రామంలో విచారణ చేపట్టి అర్హులను అధికారులు ఎంపిక చేయడం జరుగుతుందని, పూర్తి పారదర్శకంగా గృహ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 97 వేల మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు క్రింద ప్రతి నెల 22 కోట్లకు పైగా నిధులు అందిస్తున్నామని అన్నారు. వీరిలో 13 వేల మంది దివ్యాంగులు పెన్షన్ పొందుతున్నారని, వారికి ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి జూలై మాసం నుంచి 4016 రూపాయల పెన్షన్ అందిస్తుందని అన్నారు. దివ్యాంగులకు పెన్షన్ తో పాటు అవసరమైన పరికరాలను సైతం ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో సరఫరా చేస్తుందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, వివిధ ప్రభుత్వ పథకాలలో దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ప్రతినెల సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆసరా పెన్షన్ అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉప్పల్ అసెంబ్లీ సీటు కేటాయించాలి: రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్ట్ 23 ( వాయిస్ టుడే ) : రానున్న ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరుతూ నేడు నగరంలోని గాంధీభవన్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి దరఖాస్తు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఉప్పల్ నియోజకవర్గం లో ప్రజలకు సేవలు అందిస్తున్నానని చెప్పారు, కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మరియు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా, గ్రేట్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా, పిసిసి సెక్రెటరీగా, పిసిసి జనరల్ సెక్రటరీగా, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, ఉప్పల్ నియోజకవర్గాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలియజేశారు. అలాగే గత 20 సంవత్సరాలుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి వారికి ట్రస్టు ద్వారా వేలాది మందికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కావున ఈ ఎన్నికల్లో ఉప్పల్ అసెంబ్లీ సీట్లు



తనకే కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో

నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిపాక అంజయ్య, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ రఫీక్, టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ మదర్ వలి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బొట్టు రాజేష్, రాజ్యలక్ష్మి, నూకల ప్రభాకర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి, నెమలి అనిల్, మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్, ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాల్మన్ బాబు, మురళీకృష్ణ ముదిరాజ్, శ్యాం కుమార్, బి. ఎస్. రెడ్డి, లాజర్, ఎండి రిజ్వాన్, గోపాల్ యాదవ్, కాసుల సతీష్ గౌడ్, యువజన నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్, ఖదీర్, సందీప్ గౌడ్, మల్లికార్జున్, నవీన్, రాజేష్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మల్లాపూర్ ఎస్టీ సెల్ చైర్మన్ మహేష్ నాయక్, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, హీరాలాల్, నరసింహ ముదిరాజ్, కిరణ్, సురేష్, శ్రావణ్ కుమార్, పవన్ కుమార్ రెడ్డి, నిమ్మ సురేందర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మన్ గజ్జల రాజు, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాము నాయక్, శ్రీకాంత్ నాయక్, గొల్లూరి ప్రభాకర్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, అమీర్, పవన్ సన్నీ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ కుంట పనుల పరిశీలన

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె కృష్ణ గౌడ్

పిర్జాదిగూడ, 23 (వాయిస్ టుడే): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో నీ 5వ డివిజన్ లో నీ పర్వతాపూర్ పోచమ్మ కుంట చెరువు దగ్గర S.N.D.P పనులను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొడిగ స్వాతి కృష్ణ గౌడ్ ఈ కార్యక్రమంలో S.N.D. Pసూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రయాన్ 3 ఇస్రో దిగ్విజయం విజయవంతం



ముస్తాబాద్ ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి) ఈ.సందర్భంగా రాజన్న సిరిసిల్ల .జిల్లా.ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్రమండలంలోని ల్యాండ్ అయిన సందర్భంగా టపాకాయలతో. ఘనంగా సంబరాలు జరుపుకున్నారు బిజెపి పార్టీ నాయకులు శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ కు దివ్యాంగుల క్షీరాభిషేకం

నాగం పేట ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిధిలోని బుధవారం రోజు నాగంపేట గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ , స్థానిక మంత్రి కేటీఆర్ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయడం జరిగింది. దివ్యాంగులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా దివ్యాంగులకు 3016 రూపాయల పెన్షన్లు అందుకుంటున్న దివ్యాంగులకు 4016 రూపాయల పెంపుదల చేయడం పట్ల నాగంపేట గ్రామంలో జయహో కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగు మహేష్, నాగం పేట గ్రామ దివ్యాంగుల శాఖ అధ్యక్షుడు కంకణాల జలంధర్, ఎంపీటీసీ నాగభూషణం, నాగంపేట బి ఆర్ ఎస్ నాయకుడు దోమకొండ ఎల్లం , క్రియాశీల కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## మంత్రి చామకూర మల్లారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

బోడుప్పల్, ఆగస్టు 23 (వాయిస్ టుడే): బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు కార్మికశాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మేయర్ సామల బుచ్చిరెడ్డి తో కలిసి చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా 10వ డివిజన్ హేమానగర్ సి సి రోడ్డు 10 లక్షలు,22వ డివిజన్ పరిధిలో సి సి రోడ్డు, డ్రైనేజి కొరకు 20 లక్షలు,21వ డివిజన్ పరిధిలోని సాయి భవాని నగర్ యందు సి సి రోడ్డు, డ్రైనేజి 20 లక్షలు, 9వ డివిజన్ అయ్యప్ప దేవాలయం మరియు శ్రీనివాస్ నగర్ యందు సి సీ రోడ్డు, డ్రైనేజి కొరకు 33.5 లక్షలు, 8వ డివిజన్ పరిధిలోని ద్వారకా నగర్ డ్రైనేజి 20 లక్షలు,26వ డివిజన్ లోని వీరా రెడ్డి నగర్ డ్రైనేజి 16 లక్షలు,17వ డివిజన్ మణికంఠ నగర్ డ్రైనేజి 22.6 లక్షలు,4వ డివిజన్ వివేక్ నగర్ డ్రైనేజి 20 లక్షలు మరియు 15వ డివిజన్ మహాలక్ష్మి నగర్ డ్రైనేజి 20 లక్షలు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ , కార్పొరేటర్ లు, కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ కమీషనర్ వేణుగోపాల్ రెడ్డి , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ నాయకులు

ఖమ్మం: ఈనెల 27వ మధ్యాహ్నం 3 గంటలకు ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న BJP భారీ బహిరంగ సభకు కేంద్ర హొం మంత్రివర్యులు బిజెపి జాతీయ నాయకులు అమిత్ షా వస్తున్న సందర్భంగా, SR&BGNR కాలేజ్ గ్రౌండ్ లోనీ సభ ఏర్పాట్లు వేదిక ఏర్పాట్ల వద్ద బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఏర్పాట్లు ను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోవా శాసనసభ్యులు ప్రేమేందర్ సెట్ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గెంట్యల విద్యాసాగర్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్,జిల్లా నాయకులు డాక్టర్ శీలం పాపారావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు టేకుమట్ల వీరుగౌడ్, బిజెపి ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్‌పై పోలీసుల అవగాహన సదస్సు






మేడిపల్లి, ఆగస్టు 23 (వాయిస్ టుడే): రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈరోజు మేకల బాల్రెడ్డి ఫంక్షన్ హాల్‌లో షీ టీమ్స్, డ్రగ్, ట్రాఫిక్ , మరియు సైబర్ క్రైమ్ కు సంబంధించి స్టేషన్ పరిధిలోని వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి %ఙజూ% జానకి ధరావత్ పాల్గొని విద్యార్థినీలకు వేధించే వారి పట్ల ఎలాంటి మొహమాటం లేకుండా ధైర్యంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని,వివరాలు గోప్యంగా సీక్రెట్ గా ఉంచుతామని చట్ట ప్రకారం నేరస్తులను శిక్షిస్తామని చెప్పారు, అదేవిధంగా విద్యార్థులకు మత్తు పానీయాలకు అలవాటు పడి బానిసకు గురిగాకుండా ఉండాలని, చెడు వ్యసనాలకు లోను కావద్దని, సరైన దారిలో వెళ్లాలని,యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు,అదేవిధంగా ట్రాఫిక్కు సంబంధించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, ఓవర్ స్పీడ్ తో వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని,క్రమశిక్షణ పాటించాలని కోరారు, ప్రస్తుతం కార్పొరేట్ యుగలో సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి %ఙాజూ% శ్రీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ వారికి సహకరించాలని, ఎట్టి పరిస్థితులలో నేరాలలో ఇన్వాల్వ్ కావద్దని, మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవర్ధనగిరి, ట్రాఫిక్ ఎస్ ఐ జోసెఫ్ మరియు కృష్ణంరాజు, మేడిపల్లి డి రాము, షి టీమ్స్ ఎస్సై కమల, వారి సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు కార్యక్రమా నిర్వాహకులు దంతం రాకేష్, నవీన్ గౌడ్ మరియు పెద్ద ఎత్తున వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 700 మంది వరకు పాల్గొన్నారు.